## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి అల్లోల



2లో..


# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

శుక్రవారం 5, మే 2023 8 పేజీలు


# పెళ్లి ముహూర్తాలకు.. వేళాయే..!

### మోగనున్న మేళ తాళాలు

### కొనుగోలుదారులతో దుకాణాల్లో సందడి



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ఏప్రిల్ మాసంలో మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచి పోయాయి. కాగా నేటి నుంచి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవేశాలు తదితర శుభ కార్యక్రమాలు

2 లో..

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

## అందించడం కోసం కృషి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



2 లో..

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఫిజియోథెరపి మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్ కేంద్రాలను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించిన ఫిజియోథెరపి, మానసిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**- మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ చాంబర్‌లో నీటి పారుదల, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఎద్దడి లేకుండా చేపట్టవలసిన చర్యలకై కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని తెలిపారు.

2లో...

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు

ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇండ్ల స్థలాలు అందించాలనే డిమాండ్‌తో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ ఎదుట నిరవధిక దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు వివిధ జర్నలిస్టు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు.

2 లో..



2 లో..

# ఆదివాసీ గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**ఉట్నూర్, ప్రభాతవార్త:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను గిరిజన ప్రజలకు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ఉట్నూర్ ఐటీడీఏ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ ద్వారా చేపడుతున్న పనుల పురోగతి, సంక్షేమ పథకాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్యలు మాట్లాడుతూ సమాజహితమే లక్ష్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు అందిస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించారని తెలిపారు. కానీ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిదేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఇంటి స్థలాల కేటాయింపు జరగడం లేదని పేర్కొన్నారు. దీంతో అనేక ఏండ్ల నుంచి జర్నలస్టులు అద్దె ఇండ్లలో ఉంటూ అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. ఇంటి స్థలాల విషయమై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిదులు, ఉన్నతాధికారులు కూడా పలుమార్లు వినతిపత్రాలు అందించామని పేర్కొన్నారు. కానీ ఈ ప్రక్రియలో జాప్యం జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలో పలుచోట్ల జర్నలిస్టులకు స్థలాలు కేటాయించారని జిల్లాలోను జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందజేయాలని కోరారు.

**ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు పలికిన నాయకులు ప్రజాప్రతినిధులు...:** ఈ దీక్షకు సీపీఐ, ఎంఎల్ న్యూడెబోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి.శ్రీనివాస్, డివిజన్ కార్యదర్శి లాల్‌కుమార్, హెచ్‌ఎంఎస్ జిల్లా అధ్యక్షులు సుదర్శన్, సీపీఐ(ఎం)జిల్లా నాయకులు ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీలకంఠేశ్వర గౌడ్,



కర్రె లచ్చన్న, ఐఆర్‌సీపి రాష్ట్ర కార్యదర్శి నైనాల వెంకటేశ్వర్లు, జయరావు, సీనియర్ జర్నలిస్ట్‌లు అర్పనపల్లి రాజేష్, రమేష్, సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీధర్, ఏబీజెఎఫ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పల్ల రాజశేఖర్, మల్లేష్, మధునేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు తోట్ల మల్లేష్ యాదవ్, సెక్రటరీ గోపతి సత్తయ్య, వెంకటస్వామి, క్యాతం రాజేష్, అత్తె సాగర్, ప్రభాకర్, లద్దూరి రమేష్, తలారి సమ్మయ్య, గొర్రె లక్ష్మణ్, శ్రీనివాస్, రాజ్ కుమార్, కొట్టె సురేందర్, బుద్దే రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం కృషి

మొదటి పేజీ తరువాయి...





వృద్ధాప్యంలో ప్రతి ఒక్కరికి ఎముకల, కండరాల నొప్పులు వస్తుంటాయని, నివారణ కొరకు ఫిజియోథెరపి కేంద్రంలో వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఈ కేంద్రంలో అందించే వైద్య సేవలను నోటిసు బోర్డులో ప్రజలకు తెలిసే విధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మనలో చాలా మంది ఆత్మనూన్యతాభావానికి గురవుతుంటారని, ఏకగ్రత లోపం, లేనివి ఉన్నట్లు భ్రమపడటం, స్వీయ నియంత్రణ లేకపోవడం, తనతో తాను మాట్లాడుకోవడం, నిందించుకోవడం లాంటి ఆలోచనలతో మానసిక ఆరోగ్య-కౌన్సి లింగ్ కేంద్రంలో చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రేమ, అప్యాయత కలిగి ఉండాలని, పిల్లల ఎదుగుదల సమయంలో పర్యవేక్షణ అవసరమని, పిల్లలు ఆకస్మాత్తుగా చదువులో వెనుకబడటం, ఏకగ్రత లోపించడం,అధిక చురుకుతనం, తరుచుగా కోపం, దూకుడుతనం, శారీరక, మానసిక అభివృద్ధి, ఆలస్యం మొదలైన సమస్యలను పరిష్కరించేందుకు మానసిక ఆరోగ్య కేంద్రం ద్వారా చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. మానసిక అనారోగ్యానికి సంబంధించిన అనుమానాలు చికిత్స కోసం టెలీమానస్ టోల్ ఫ్రీ నం. 14416లో సంప్రదించవచ్చని, ఈ విషయమై ప్రజలకు తెలిసే విధంగా విస్మృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలు కలిగిన ఆహారం సమయానికి తీసుకోవాలని, ప్రతి రోజు వ్యాయామం, యోగ, ధ్యానం చేయాలని, ఒత్తిడిని తొలగించేందుకు సరిపడినంత నిద్ర ఉండాలని, మద్యం, పొగాకు ఉత్పత్తులకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పని-వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యత పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ.డా॥ భీష్మ, ప్రోగ్రామ్ అధికారి డా॥విజయపూర్ణిమ, వైద్యాధికారులు డా॥సునీల్, డా॥ప్రశాంతి, నోడల్ అధికారి లింగారెడ్డి, మున్సి పల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కౌన్సిర్ మాదం శెట్టి సత్యనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శుభ ముహూర్తాలకు వేళాయే!

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించేందుకు ప్రజలు సమాయాత్తం అయ్యారు. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగో లుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. దీంతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. మంచి రోజులు వచ్చాయంటే ప్రజలు శుభ కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఏ శుభ కార్యం చేపట్టినా ముందుగా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభిస్తారు. ఎలాంటి విఘ్నాలు జరగకుండా చేపట్టిన కార్యక్రమం నిరి ్వఘ్నంగా పూర్తి కావాలని మంచి ఉద్దేశ్యంతో విఘ్నేశ్వర పూజ చేస్తారు. అందుకే ప్రతి సంవత్స రం హిందువులు జరుపుకునే పండుగల్లో ముందుగా వినాయక చవితి వస్తుంది. విఘ్నేశ్వర నవరాత్రులు అత్యంత ఘనంగా వైభవోపేతంగా జరుపుకుంటారు. వీధుల్లో, వాడల్లో ఎక్కడ చూసినా విఘే ్నశ్వర విగ్రహాలు ఏర్పాటు చేసి నవరాత్రులు నిర్వహించి చేపట్టిన పనులు నిర్విఘ్నంగా పూర్తి అవ్వాలని విఘ్నేశ్వరుడిని పూజిస్తారు. శుభ ఫలితాలు పొందుతారు. ఈ క్రమంలోనే శుభకార్యాలు కూడా మంచి రోజుల్లోనే జరుపుకోవడం ఆనవాయితీ. ఆధునిక యుగంలో మంచి రోజులకు శుభ కార్యాలకు మరింత ప్రాధాన్యత పెరిగింది. ఏ చిన్న పనిని ప్రారంభించాలన్నా ముందుగా మంచి రోజు చూసుకుంటారు. వేదపండితులు, పురోహితులు పంచాంగాలలో మంచి రోజులు చూసి చెప్పిన మీదట వారి సూచనల మేరకు ప్రజలు పనులు ప్రారంభిస్తారు. ఈ సం ప్రదాయం ఏళ్ల తరబడి వస్తుంది. ఆధునిక యుగ ంలో మంచి రోజులు చూసుకుని పనులు ప్రారంభి ంచాలనే ఆలోచన ఆచార ం ప్రజల్లో పెరిగిందనడంలో అతిశయోక్తి లేదు. ఏప్రిల్ మాసంలో శుభముహూర్తాలు లేకపోవడంతో ఎన్నో శుభకార్యాలు, పనులు చేపట్టాలనుకున్న వారు నిలిపివేసుకున్నారు. మూఢాలు కావడంతో నెల రోజులు శుభకార్యాలు నిలిచిపోయాయి. ఈ నెల 3 నుండి మంచి రోజులు ఉన్నాయి. దీంతో శుభముహూర్తాలకు శ్రీకారం చుడుతున్నారు. వివాహాలతో పాటు నూతన ఇళ్ల నిర్మాణం, ఉపనయనాలు, గృహప్రవేశాలు తదితర శుభ కార్యక్రమాలు నిర్వహించేందుకు సమాయాత్తం అయ్యారు. మే 3 నుండి రెండు నెలల పాటు మంచి రోజులు ఉండడంతో మేళతాళాలు మోగనున్నాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా శుభకార్యాల సందడి కనిపిస్తుంది. ముఖ్యంగా కళ్యాణ మండపాలు ముందుగానే బుక్ చేసుకున్నారు. దీంతో కళ్యాణ మండపాలకు గిరాకీ పెరిగింది. వివాహాలకు సంబంధించి వస్తువులు కొనుగోలు చేసుకునేందుకు కొనుగోలుదారులు దుకాణాలకు క్యూలు కట్టారు. కొనుగోలుదారులతో దుకాణాలు కళకళలాడుతున్నాయి. నెల రోజులుగా ముహూర్తాలు లేక పురోహితులు ఖాళీగా ఉంటున్నారు. రేపటి నుండి వారు కూడా శుభ కార్యక్రమాలతో బిజీ కానున్నారు. కొంత మేరకు ఆదాయం కూడా రానుంది. నెల రోజుల క్రితమే కళ్యాణ మండపాలు, భాజాభజంత్రీలు మాట్లాడుకున్నారు. కొంత మేరకు అడ్వాన్స్ కూడా చెల్లించారు. ఇబ్బంది లేకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. శుభలేఖలతో పాటు శుభకార్యాలకు సంబంధించి కార్డులను ప్రింట్ చేయించే పనుల్లో ఉన్నారు. దీంతో ఆఫ్‌సెట్ ప్రింటర్స్‌లో రద్దీ పెరిగింది. శుభకార్యక్రమాల సందర్భంగా భోజనాల నిమిత్తం వంట మనుషులను కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. అడ్వాన్స్‌లు కూడా చెల్లించారు. కళ్యాణ మండపాల్లో డెకరేషన్, లైటింగ్ తదితర పనులు చేసే వారిని కూడా ముందుగానే మాట్లాడుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా శుభ కార్యక్రమాల సందడి కనిపిస్తుంది. ఇదిలా ఉండగా జూన్ 19 నుండి ఆషాడ మాసం ప్రారంభం కానుంది. అధిక మాసం రావడంతో ఆగస్టు 18 వరకు ముహూర్తాలు లేవని పురోహితులు, వేదపండితులు పేర్కొన్నారు. తిరిగి ఆగస్టు 19 నుండి మంచి రోజులు వస్తాయి. అందులో శ్రావణ మాసం కావడంతో ఆగస్టు 19 తరువాత శుభకార్యాలు జరుపుకోవ చ్చు. ఈ నేపథ్యంలో మే నెల 3వ తేదీ నుండి జూన్ 18 వరకు మాత్రమే మంచి రోజులు ఉండడంతో 45 రోజుల వ్యవధిలో పురోహితులు సూచించి న మంచి రోజులు ఎంచుకుని శుభకార్యాలు జరుపుకోవాలనే దృఢసంకల్ప ంతో ప్రజలు ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ శుభకార్యాలతో పలు వృత్తుల వారు బిజీ కానున్నారు. ఆదాయ వనరులు పెంచుకోనున్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన మంత్రి అల్లోల

మొదటి పేజీ తరువాయి...



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కొంటామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీనిచ్చినట్లు రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలకు తెలంగాణ వ్యాప్తంగా పంటనష్టం ఏర్పడిందని, నిర్మల్ జిల్లాలో నష్టం తక్కువ జరిగిందని అన్నారు. తడిసిన ధాన్యం రేటు 2100 నుంచి తగ్గుతూ రఆవడంతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్‌కి 1962 రూపాయల చొప్పున 14 శాతం తేమ ఉన్నప్పటికీ తీసుకుంటామన్నారు. రైతులు అధైర్యపడొద్దని, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు. వరికంటే మక్కపంట లాభసాటిగా ఉందని, మొక్కజొన్న కోళ్ల పరిశ్రమ, బిస్కెట్స్‌కి ఉపయోగకరంగా ఉంటుందని, రైతులను అన్నివిధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అడిషినల్ కలెక్టర్ రాంబాబు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మెన్ చిలుక రమణ, ఎఫ్‌ఎస్‌సిఎస్ చైర్మెన్ ధర్మాజి రాజేంధర్, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఆదివాసీ గిరిజన ప్రజలకు
# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఐటీడీఏ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలో ఇంజనీరింగ్ శాఖ ద్వారా చేపట్టిన మరుగుదొడ్లు, భోజన శాల, ప్రహారిగోడ, స్నానపు అదనపు తరగతి గదులు, ఇతరత్రా పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బర్త్ వెయింటింగ్ హాల్, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఏజెన్సీ పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ పి. శ్రీజ, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దిలీప్‌కుమార్, ఏపీఓ కె. భీంరావు, ఆర్‌డీఓ సురేష్, ఈఈ రాథోడ్ భీంరావు, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఏపీఓ పీవీటీజీ భాస్కర్, ఓఎస్‌డీ కృష్ణయ్య, ఏఓ రాంబాబు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగునీటి సమస్య
# తలెత్తకుండా లేకుండా చూడాలి

మొదటి పేజీ తరువాయి...

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వ చేపట్టిన మిషన్ భగీరథ పథకంలో భాగంగా జిల్లాలోని అన్ని నివాసాలకు నల్లా కనెక్షన్ కల్పించి త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన వివిధ శాఖల సంబంధిత అభివృద్ధి పనులలో దెబ్బతిన్న మిషన్ భగీరథ పథకం పైప్ లైన్ల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నీటి సరఫరాను పున:రుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి. అంజన్ రావు, డి.ఈ.లు., ఎ.ఈ.లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లులు వేసి,రోడ్లు ఊడుస్తూ గ్రామ పంచాయతీ సెక్రటరీల నిరసన



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా మహిళా జూనియర్ గ్రామపంచాయతీ సెక్రటరీలు గురువారం రోజు రంగవల్లులు వేసి నిరసన తెలిపారు. అలాగే రోడ్లు ఊడుస్తూ వినూత్న రీతిలో వారు నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ జూనియర్ గ్రామపంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేస్తానని హామీనిచ్చారని, నేడు సీఎం కేసీఆర్ గద్దెనెక్కిన తర్వాత అన్ని మరిచిపోయి తమను పట్టించుకోవడం లేదన్నారు. తమకు ఇచ్చిన వాగ్దానాలను సీఎం కేసీఆర్ వెంటనే నిలబెట్టుకోవాలని అన్నారు. లేనియెడల ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి**



**ముధోల్, ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26000 చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పడకంటి రమాదేవి డిమాండ్ చేశారు. గురువారం ముధోల్ మండల పరిషత్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మెకు ఆమె మద్దతు తెలిపి మాట్లాడారు. ఐకేపీ వీవోఏల కుటుంబానికి భరోసా కల్పించారు. తమకు ఉద్యోగ భద్రత లేదని, అలాగే ఆరోగ్యభీమా, గుర్తింపు కార్డులు జారీ చేయాలని పేర్కొన్నారు. అర్హులైన వారిని సీసీలుగా పదోన్నతి కల్పించాల న్నారు. లేబర్‌యాక్ట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. 10 లక్షల ఆరోగ్య, సాధారణ భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల కార్యదర్శి కెర్బా, కోశాధికారి బద్దం శ్రీలత, వీవోఏలు పోశెట్టి, పెండ్యాల లత, ఫాతిమా, సునంద, రాధ, అర్జున్, మమత, దేవేంధర్, శోభ, సాయినాథ్, రామ, ముత్తవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# 16వ రోజుకు చేరుకున్న వీవోఏల సమ్మె

**- స్పందించని ప్రభుత్వం**

**నిర్మల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందర వీవోఏల సమ్మె గురూవారం 16వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె ప్రారంభించి 16 రోజులైనప్పటికీ కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరమని వీవోఏల సంఘం పేర్కొంఇ. ఈ సంఘం ద్వారా గ్రామస్థాయిలో మహిళా సాధికారత సాధించుకోవడానికి ఎన్నో అభివృద్ధి పనులు కుంటుపడిపోయాయని సంఘం అధ్యక్షులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మా న్యాయమైన పోరాటానికి సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ మా సమస్యలపై స్పందించకపోతే మునుముందు తీవ్ర పరిణామాలు ఏర్పడతాయని వీవోఏల సంఘం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల నుంచి వీవోఏలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత

**- సెల్‌ఫోన్ పోతే పోలీసు స్టేషన్ ఫిర్యాదుచేయాలి**

**పెంబి, ప్రభాతవార్త :**



తాటిగూడ గ్రామానికి చెందిన భుక్య సుభాష్ జనవరి 12 తేదిన తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఇట్టి విషయంపై పెంబి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా టెక్ టీం రైటర్ వి.నవీన్ కుమార్ సిఈఐఆర్ ద్వారా మొబైల్‌ని ట్రేస్ చేసి మొబైల్‌నఇ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితునికి ఎస్సై రజినీకాంత్ మొబైల్‌ను గురువారం అప్పగించారు. ఎవరైన తమ మొబైల్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌కి వచ్చి ఫిర్యాదు చేయాలని అన్నారు.

# కన్నుల పండువగా శ్రీ లక్ష్మినరసింహ జన్మదిన వేడుకలు

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండలలోని ఎడ్‌బిడ్ గ్రామంలో గురువారం రోజు శ్రీ లక్ష్మి నర్సింహస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రసిద్ధ శ్రీ లక్ష్మి నర్సింహ స్వామి మందిరంలో గ్రామస్థులు పల్లకి సేవ, మహిళా భక్తులందరూ లక్ష్మిదేవి సహస్ర కుంకుమార్చన, శ్రీ లక్ష్మి నర్సింహస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు సాయి వైభవ్ శర్మ, సాయి భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి లావణ్య రవీంధర్‌రెడ్డి, సర్పంచ్ స్వర్ణలత, దత్తాద్రి, గ్రామస్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా కేసీఆర్ పాలన

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**



లోకేశ్వరం మండంలోని పిప్రి, నగర్ గ్రామాలలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసిఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిందన్నారు. అందులో భాగంగానే మునుపెన్నడూ లేనివిధంగా అన్ని గ్రామాలలో గిట్టుబాటు ధరతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తుందన్నారు. రైతులెవరూ దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మామిడి నారాయణరెడ్డి, మండల బీఆర్‌ఎస్ కన్వీనర్ కరిపె శ్యాంసుందర్, సర్పంచ్ ముత్తవ్వ సాయన్న, ఎంపిటిసి రాణి అనిల్, వెంకటరావు, గ్రామ విడిసి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## నిర్మల్ వార్త

# వడోనలో కంటి వెలుగు శిభిరం ప్రారంభం

**ముధోల్, ప్రభాతవార్త :**



తానూర్ మండలంలోని వడోన గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు శిభిరాన్ని గురువారం రోజున గ్రామ సర్పంచ్ సునీత శేషరావు వాఘ్మారే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజలకు ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి అద్దాలను సైతం అందించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తార్, ఎంపిటిసి పుష్ప, హౌసేకట్, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, కంటి వెలుగు క్యాంపు ఆఫీసర్ డాక్టర్ భాస్కర్, ఆప్తఆలజిస్ట్ దిగంబర్, డిఈవో రోహిదాస్, ఏఎన్‌ఎం కల్పన, వాఘ్మారే మానిక్‌రావు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు గోదావరి, రాంబాయి, పుష్ప, చంద్రకళ, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వెంకటస్వామికి ఘన సన్మానం

**నిర్మల్, ప్రభాతవార్త :**



ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణానికి చెందిన కుంటోళ్ల వెంకటస్వామిని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు నిర్మల్ టిఎన్జీవో భవనంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎల్లవేళలా నావంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, సూర్యకాంత్, గోవింద్ నాయక్, రోహిదాస్, సుంకెట పోశెట్టి, మారోజు గంగాధర్, సట్టిసాయన్న, జాదవ్ అశోక్ నాయక్, పురుషోత్తం, రవీంధర్, గైన భోజన్న, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తులపై తేనెటీగల దాడి

**పెంబి, ప్రభాతవార్త :**



ఉపాధిహామీ పనులు చేస్తున్న వ్యక్తులపై తెనెటీగలు దాడి చేసిన ఘటన మండలంలోని నాగపూర్ గ్రామ రావి చెరువులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే నాగాపూర్ గ్రామ రావి చెరువులో పనిచేసే ఉపాధి కూలీలు పాలకుంట విజయ, పాలకుంట ఎల్లవ్వ, బోను రఘుపతి, బోను సురేఖలపై దాడిచేయగా వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. మరికొంత మంది నీటిలో, కొంతమంది వాటి దాడికి పరుగులు తీశారు. గాయపడ్డ వారు ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# మూఢనమ్మకాలను పారద్రోలాలి

**దంతాలపల్లి, మే4, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రజలు చైతన్యవంతులై మూఢనమ్మకాలను పారద్రోలాలని సిఐ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఆగపేట, నిజానపురం గ్రామాలలో రాత్రి పోలీస్ కళాజాతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కువగా మంత్రాలు, తంత్రాలు అంటూ కొంతమంది ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఎటువంటి మూడనమ్మకాలను నమ్మవద్దన్నారు. అలాగే గ్రామాల్లో గుడుంబా తయారిని నిర్వహించోద్దని ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా యువత చెడుమార్గాలవైపు వెళ్లకూడదని సూచించారు.

# కొనసాగుతున్న సీపీఐ ప్రజాపోరు యాత్ర

బెల్లంపల్లి, ప్రభాతవార్త



కాసిపేట మండలం కోమటిసెను గ్రామంలో ప్రజాపోరు యాత్రను ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రజాపోరు యాత్రకు నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ నేతృత్వంలో 15వ రోజు కొనసాగుతుంది. వీరితో పాటు ప్రజాపోరు యాత్ర, దళసభ్యులు దాగం మల్లేష్, దాడి గట్టయ్య, జాడి పోశం, గొనే సత్యం, దాగం రాయలింగు, వీరి ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఐ చేస్తున్న ప్రజాపోరు యాత్రను ప్రజలు ఆదరించాలని కోరారు. దేశంలో బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్న, సింగరేణి ప్రవైటీకరణ చేస్తున్న బిజేపికి వ్యతిరేకంగా ప్రజాపోరు యాత్రను జయప్రదం చేయండి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోడు వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలి బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రతి ఇంటికి గోదావరి నీరు అందించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలి అర్హులైన వారందరికి తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలి పేదలకు డుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గం అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఈ ప్రాంతంలో నిరుదో ్యగ సమస్యను తొలగించటానికి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి అన్నారు. గురువారం ఫ్రెండ్స్‌క్లబ్‌లో విద్యార్థి యువత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథనిని ఇంతకాలం పాలించిన ఇక్కడ ఒక మంచి ఆసుపత్రిని ఏర్పాటు చేయలేకపోయారని అదేవిధంగా నిరుద్యోగ సమస్యలను పారద్రోలటానికి పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. ఈ ప్రాంతం నుండి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి, స్పీకర్, మంత్రులు అయినను ఈ ప్రాంత తలరాత మారలేదన్నారు. మంథని పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. అభివృద్ధి పేరుతో బొక్కలవాగులో కోట్లాది రూపాయలను ఖర్చుచేశారని అదేవిధంగా మంథని ప్రాంతంలో కాళేశ్వరం ప్రాజెక్టుఉన్నను ఈ ప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు నీటమునిగిపోతున్నాయని ఆయన అన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతుల కష్టాలను తొలగించాలన్నారు. మంథని ప్రాంతంలో నాయకులు ఒకరినోకరు తిట్టుకుంటున్నారని అభివృద్ధి గురించి పట్టించుకోవటం లేదన్నారు. ఆమెరికాలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలేసి మంథని ప్రాంత అభివృద్ధి కోసం వచ్చానని డబ్బులు సంపాదించాలనే కోరిక తనకు లేదన్నారు. మంథనిలో పీజీ కళాశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థి యువత అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్యక్షతన జరిగిన ఈ ముఖాముఖి కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేశ్, కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, చిలువేరి సతీష్, ఎడ్ల సదాశివ్, బోయిని నారాయణ, బూడిద తిరుపతి, పోతరవేక క్రాంతికుమార్, రాపర్తి సంతోష్, ఎడ్ల సాగర్, సూర్య పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్నివిధాలుగా అబివృద్ధి చెందుతుందని దీనిలో భాగంగా మరోసారి మంథనిలో బిఆర్ఎస్ జెండా ఎగురవేయానికి పార్టీ పటిష్టతకు కృషిచేస్తామని బిఆర్ఎస్ నాయకులు బెల్లం కొండ నర్సింగరావు, సింగరేణి రిటైర్డు ఆఫీసర్ కొమ్మిడి భూంరెడ్డి అన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథనిలో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగువేయటానికి తాము క్రియాశీలక రాజకీయాల్లోకి రావటం జరిగిందన్నారు. దేశంలో కెసిఆర్‌ను ప్రధానిగా, రాష్ట్రంలో కెటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని రాష్ట్ర ప్రజలుభావిస్తున్నారని వారు అన్నారు. ఇక నుండి మంథని నియోజకవర్గం ప్రజలతో మమేకమై బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం కృషిచేస్తామన్నారు. తమకు మంథని ప్రాంత ప్రజలతో సత్స సంబంధాలు ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీపట్ల కొంత దుష్పచారం జరుగుతుందని దానిని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి మల్యాల



రాంచెందర్‌గౌడ్, పోన్నం రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త

వెసవికాలం దృష్ట్యా ప్రజలందరు అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి వరంగల్ జిల్లా అగ్నిమాపక అధికారి మామిడి భగవాన్‌రెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు మున్సిపల్ పరిధిలోని రామకృష్ణథియెటర్, వెంకటేశ్వరథియెటర్, భారత్ గ్యాస్‌గోదాంను తనిఖీ చేశారు. పలు హాస్పటల్స్‌ను క్షణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



500గజాల పైబడి నిర్మాణాలకు ఫైర్‌సెప్టి, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. వెసవిలో ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఫైర్‌సెప్టి యాక్ట్ ప్రకారం నివాస, నివాసేతర 15మీటర్లు దాటిన అన్ని రకాల భవనాలు ఫైర్‌సెప్టి నిబందనలు పాటించాలన్నారు. ఈ

## మంచిర్యాల వార్త

# కుమ్మర సంఘం నాయకుడి జన్మదినం సందర్భంగా అంబలి పంపిణీ

మంచిర్యాల, ప్రభాతవార్త



రాష్ట్ర కుమ్మర సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్ తన 48వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో గర్భిణిలకు అంబలి పంపిణీ చేసే సేవాగుణం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీష్మమాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇలాగే పుట్టిన రోజు సందర్భంగా తమకు తోచినంత సేవ కార్యక్రమాలు చేయాలని సూచించారు. రమేష్ నిండు నూరేళ్ల ఆయూరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తానిపర్తి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నారాయణపూర్ ఉప సర్పంచ్ ఎర్రవెల్లి రామారావు తండ్రి ఎర్రవెల్లి తిరుపతి రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు గురువారం పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి వేణుగోపాల రావు, గ్రామ సర్పంచ్ మూల సరోజన హరీష్, బొంతకుంటపల్లి మాజీ సర్పంచ్ జూపల్లి రాజేశ్వర్ రావు, పెరకపల్లి ఎంపిటిసి ఫకీర్ యాదవ్, నాయకులు పొన్నం పరుశరాములు గౌడ్, సతీష్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ముందు జాగ్రత్త చర్యలతో అగ్ని ప్రమాదాల నివారణ

**- పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉంటూ అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక అధికారి దేవనంది శ్రీనివాస్ అన్నారు. గురువారం స్తానిక ఐటిఐ కళాశాల ఎదురుగా గల రిలయన్స్ ట్రెండ్స్ షాపింగ్ మాల్‌లో తనిఖీలు నిర్వహించి, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒక వేళ అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై, అలాగే ఫైర్ సేఫ్టీ యంత్రాలను వినియోగించే అగ్ని ప్రమాదాలను ఎలా నియంత్రించాలో అవగాహన కల్పించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ప్రధాన అగ్ని మాపకుడు పి.మహేందర్ రెడ్డి, సిబ్బంది పి.చంద్రయ్య, కె.శ్రీనివాస్, పి.మనోహర్ తదితరులున్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటియూ నాయకులు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కార్యదర్శుల నియామకం పల్లెలను ప్రగతి పథంలో తీసుకురావడం కోసం దానికి అన్ని అర్హతలు కలిగి ఉన్న వారిని మూడు సంవత్సరాల ప్రొబెషన్ పీరియడ్ పేరుతో వీరి నియామకం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామా అభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వారిని దృష్టిలో ఉంచుకొని వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ జిల్లా ఉపాధ్యాక్షులు రాజేందర్, జిల్లా నాయకులు కృష్ణమాచారి, కుటికెలా ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

రెబ్బెన ,ప్రభాతవార్త :

రెబ్బెన మండలంలోని గంగాపూర్‌లో గల శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గంగాపూర్ బాలాజీ సోమవారం అన్నదాన సొసైటి వారి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ



పురాణం సతీష్‌కుమార్-సునందల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం అన్నదాన సొసైటీ, ఆలయ కమిటి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్-సునందలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి, అధ్యక్షుడు మురునూరు శ్రీనివాస్, జనరల్ సెక్రటరి, ట్రెజరర్ కొలిపాక కిరణ్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


# కేజీబీవీలో బదిలీల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సమగ్ర శిశు ప్రాజెక్టు పరిధిలోని కేజీబీవీలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిశు రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకుల ఆదేశాల మేరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను తీసుకుంటున్నట్లు తెలిపారు. కేజీబీవీలో పనిచేస్తున్న స్పెషల్ ఆఫీసర్/పిజిసిఆర్టి/సిఆర్‌టి/పీఈటి/అకౌంటెంట్/ఏఎన్ఎంలు మే 1 వరకు రెండేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారు ఈ నెల 6 నుండి 9వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతులను ఈనెల 11లోపు సంబంధిత స్పెషల్ ఆఫీసర్ ద్వారా సమగ్ర శిక్షణ జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

# వానొచ్చె.... ప్రజలకు కష్టాలు మొదలయే..

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి తలమడుగు మండల కేంద్రంలోని బ్రిడ్జి పై నుంచి వరద నీరు ఉప్పొంగిన ప్రవహిస్తుంది. దీంతో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో లో లెవల్ బ్రిడ్జిలున్న చాలా చోట్ల వాగులు ఉప్పొంగి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మండల కేంద్రానికి వచ్చే రహదారి కావడంతో ఆ వాగు బ్రిడ్జిపై నుంచి నీరు పారడంతో దాదాపుగా రెండు గంటల సేపు ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. లోలెవల్ బ్రిడ్జిలను హై లెవల్ బ్రిడ్జిలుగా మారిస్తే ప్రజలకు ఇబ్బందులు తీరుతాయని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావ్ అనారోగ్యంతో ఇటీవల ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి గురువారం వారి నివాసానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీజీఓ అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్ వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయంలో పలు సూచనలు, జాగ్రత్తలు తెలిపారు. వారి వెంట స్థానిక మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# అంబలి పంపిణిని సద్వినియోగం చేసుకోవాలి

## -రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాలా

జైనూర్,ప్రభాతవార్త :



ఉచిత అంబలి పంపిణిని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాలా అన్నారు. గురువారం జైనూర్ మండల కేంద్రంలో ఆదివాసి మిత్ర వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంతో నిర్వహించిన ఉచిత అంబలి పంపిణి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్‌లాలా మాట్డాఉతూ సొసైటి ఆధ్వర్యంలో అంబలి పంపిణి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు అడ వెంకటేష్, సర్పంచ్ ఆత్రం జాలింశావ్, నాయకులు షేక్ అబ్బు, హైదర్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షున్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు

## - మెరుగైన వైద్యం అందించాలని వైద్యులతో మాట్లాడిన మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.



అనారోగ్యంతో బాధ పడుతున్న కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ తన వెంట హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ రావి సుమన్‌తో మాట్లాడి బొంతల రాజేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వైద్యులను కోరారు.

## కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# గోనె సోలోమోన్ రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలి

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :



తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సోలోమోన్ రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కుమ్రం భీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గ పాస్టర్స్, క్రైస్తవులు గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాల క్రైస్తవులందరూ సోలోమోన్ రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సీఎం కేసిఆర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని తాము మద్దతు కూడా ఇస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఇస్సాకు రాజేందర్, ఉపాద్యాక్షులు కీర్తి కుమార్, విజేందర్, కార్యదర్శి సాంసంన్, ఉప కార్యదర్శి డానియల్, జాన్ కృపాకర్, కమిటి సభ్యులు శాంతికుమార్, జి.ఇస్సాకు, రూబేన్, తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధుని విగ్రహం పనుల పరిశీలన

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని నాగమ్మ చెరువులో ఏర్పాటు చేసిన బుద్ధుని విగ్రహం పనులను గురువారం ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేస్తామని తెలిపారు. త్వరలోనే బుద్ధుని విగ్రహ ఆవిష్కరణ ఉండడంతో విగ్రహం చుట్టూ ఉన్న పనులు త్వరగా చేపట్టే విధంగా చూడాలని తెలిపారు. ఆయన వెంట మండల కోఆప్షన్ సభ్యులు కిజర్ హుస్సేన్, యాదగిరి బ్రహ్మయ్య, ఉప సర్పంచ్ తోట మహేష్, నాయకులు ఉమాజి, కిషోర్, జయంత్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరం ప్రారంభం

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని సిద్ధి సముద్రం తండాలోని గ్రామపంచాయతీలో రెండో విడత కంటి వెలుగు శివిరాన్ని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అంధత్వ నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జమ్మిలాల్, సిహెచ్ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్ సమతరాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, లలిత, సరిత, రజిత, ఏల్లేష్, ఆశా కార్యకర్తలు, అంగనివాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణవాసుల చిరకాల స్వప్నానికి భూమి పూజ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:





ఆదిలాబాద్ ప్రజలు ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న రైల్వే వంతెనలకు గురువారం ఎంపీ సోయంబాపురావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ భూమి పూజ చేశారు. సంజయ్‌నగర్ నుంచి ఆర్‌టీఓ కార్యాలయం దగ్గర రైల్వే ట్రాక్ వద్ద ఓవర్ బ్రిడ్జికు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సోయం బాపురావు మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, తాంసి మండలాలకు, పట్టణంలోని పలు కాలనీ వాసులకు ఈ బ్రిడ్జి ఎంతో ముఖ్యమైనదని, దీని పనులు త్వరితగతిన పూర్తి కావాలని ప్రధాన మంత్రికి, సంబంధిత అధికారులకు రాసిన ఉత్తరాల ఫలితంగా పనులు త్వరగా ప్రారంభమయ్యాయమని తెలిపారు. ఇందుకు సహకరించిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

**రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్లే ఫ్లైఓవర్ ఆసల్యమైంది**

**- బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

రాష్ట్ర ప్రభుత్వం చూపిన అలసత్వం కారణంగా ఫ్లైఓవర్ దాదాపు రెండు సంవత్సరాలు ఆలస్యమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ బీజేపీకి పేరు వస్తుందో ఎక్కడ ఈ క్రెడిట్ బీజేపీకి పోతుందో అన్న భయంతో చేయాల్సినంత ఆలస్యం చేసింది. కానీ ఎంపీ సోయం బాపురావు కృషి వల్ల నరేంద్ర మోడీ స్పందించి పనులను ప్రారంభమయ్యేలా చేశారన్నారు. పట్టణంలోని భాగ్యనగర్, జైజవాన్ నగర్, క్రాంతినగర్ వాసులకు ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చే సభ తెలంగాణ భరోసా సభ

**- జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్**

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ఎదుట గురువారం ఈనెల 7న బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు సోదరి మాయావతి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణంలోని సరూర్నగర్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ భరోసా సభ పోస్టర్‌లను బీఎస్పీ జిల్లా



అధ్యక్షులు గడుగు మహేందర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చే సభ తెలంగాణ భరోసా సభ అని తెలిపారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలందరూ హాజరై ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాన్య సురేష్, జైనథ్ మండల అధ్యక్షులు రావుల పోచన్న, బీఎస్పీ నాయకులు కొడిచెర్ల ప్రశాంత్, శివ, మల్లేపల్లి ఆడెల్లు, స్వామియాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తలమడుగు మండలంలోని



భరంపూర్ గ్రామంలో శుక్రవారం 5వ తేదీన ఉదయం 10గంటలకు పూలే దంపతుల విగ్రహాల ప్రతిష్టాపనకు, భూమి పూజతో పాటు 11గంటలకు బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు మాలీ సంఘం రాష్ట్ర, జిల్లా, యువజన, మండల కమిటీ సభ్యులతో పాటు కుల బాంధవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, భరంపూర్ మహాజన్ వినోద్ గురునులే, విలాస్ గురునులే పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో అజ్మీరా శ్యామ్ నాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఖానాపూర్ నియోజక వర్గ ఉట్నూర్ మండల కేంద్రంలోని గిరిజన భవన్‌లో లింగాపూర్ ఎంపీటీసీ రాథోడ్ శోభాబాయి బలిరాం దంపతుల కుమారుడు రాథోడ్ పృధ్వీరాజ్-హరికా దంపతుల కుమారుడి నామకరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నిబాబు పేరు విహాన్ష్‌గా నామకరణ చేయడం జరిగింది. ఈవేడుకల్లో అతిథులుగా టీజీఓస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఏఐబీఎస్‌ఎష్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా శ్యామ్ నాయక్, జాదవ్ ప్రకాష్, ఈఈ పంచాయతీ రాజ్, భీంపూర్ మాజీ సర్పంచ్



రాథోడ్ రాజు, ఏఐబీఎస్ఎస్ కుమురంభీం జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అజీమ్, రాథోడ్ గణేష్, రాథోడ్ దినేష్ జాదవ్ హాజరై బాబును ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## శ్రమశక్తి అవార్డు గ్రహితలకు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

శ్రమశక్తి అవార్డులు అందుకున్న ఓసిపి 5 కార్మికులు, ఇపి ఆపరేటర్లు టిబిజికెఎస్ నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, పోలాడి శ్రీనివాస రావును సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2, 2ఎ, ఓసిపి 5 ప్రాజెక్ట్ వద్ద గురువారం ఘనంగా సన్మానించారు. టిబిజికెఎస్ ఓసిపి 5 ఫిట్ సెక్రటరీ నేరెళ్ల సదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. మెనేజర్ అనిల్ గబాలే ఈ సందర్భంగా అవార్డు గ్రహితలు జనగామ శ్రీనివాస్ గౌడ్, పోలాడి శ్రీనివాస రావుకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ మెనేజర్ రాములు, సేఫ్టీ ఆఫీసర్ పొనగోటి శ్రీనివాస రావు, అసిస్టెంట్ మెనేజర్ రవి, ఓవర్‌మెన్ మల్లం తిరుపతి, జనరల్ షిఫ్ట్ ఓవర్ మెన్ సమ్మయ్య, అధికారులు, నాయకులు జాహిద్ పాషా, మంద రమేష్, కుశనపల్లి శంకర్, ఉదయ భాను, లంబు రవీందర్ రెడ్డి, ఏలేశ్వరం సత్యనారాయణ, దేవేంద్ర చారి, ఖాజా, ఖాజీం, సమ్మిరెడ్డి, అశోక్, నాగుల శంకర్, దశరథం, కె.తిరుపతి, జంపయ్య, రేణిగుంట్ల తిరుపతి, కనుకుంట్ల శంకర్, గోపి, నూతి రాజ్‌కుమార్, సైపుల్లా ఖాన్, పందిళ్ల శ్రీనివాస్, బద్రి శంకర్, చంద్రశేఖర్, కిషన్ రెడ్డి, నామిని శ్రీనివాస్ తదితరులున్నారు.



# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఐకేపీ వీఓఏల న్యాయబద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి వెలుగు కార్యాలయం ఎదుట గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏలకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా వీఓఏల జీతాలు పెంచకపోవడం దురదృష్ట కారమన్నారు. తొమ్మిది రకాల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమరే నాగోరావ్, దిలీప్, పిరోజ్, సీతారాం, రాహుల్ పాల్గొన్నారు.

## సుమన్‌భాయ్‌కి పూర్ణచందర్ పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ మహిళా నాయకురాలు సుమన్‌భాయ్‌ని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకులు పూర్ణచందర్ నాయక్ పరామర్శించారు. సుమన్ బాయ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో గురువారం ఉదయం పూర్ణచందర్ నాయక్ ఉట్నూర్ పట్టణానికి వెళ్లి సుమన్‌భాయ్, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు, పూర్ణన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుడిని పరామర్శ...**

ఉట్నూర్ మండలంలోని లక్కారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉదరం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఈవిషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ నాయకుడు పూర్ణచందర్ నాయక్ గురువారం ఉట్నూర్‌లోని ఉదారం నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబా శ్యామ్‌పూర్ణ, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బేల సర్పంచ్ పుట్టిన రోజు వేడుకలు

బేల, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన స్థానిక బేల సర్పంచ్ వట్టిపల్లి ఇంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా జరుపు కున్నారు. సర్పంచ్ చంద్రశేఖర్‌కు మండల బీఆర్ఎస్ నాయకులు గంభీర్ ఠాక్రే, అడనేశ్వర ఫౌండేషన్ చైర్మన్ సతీష్‌పవార్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కల్లెం ప్రమోద్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తన్వీర్‌ఖాన్, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు మంగేష్ ఠాక్రె, సర్పంచ్‌ను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ భరోసా సభ పోస్టర్ విడుదల

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలో బీఎస్పీ పార్టీ నాయకులు తెలంగాణ భరోసా సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌కు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బెహన్జీకుమారి మాయావతి రానున్నారు. ఈసభకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో పెగ్గర్ల అరవింద్, గొంటిముక్కుల ప్రసాద్, వినోద్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చేతి రాత ఇంగ్లీష్ మాట్లాడటంలో నైపుణ్యత కనబరచాలి

**-డిఈవో రమేష్**

**- విద్యార్థులు వేసవి శిక్షణని సద్వినియోగం చేసుకోవాలి**

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త



విద్యార్థులు చేతిరాత ఇంగ్లీష్ మాట్లాడటంలో నైపుణ్యత కనబరిచే విధంగా శిక్షణ అందివాలని డిఈవో రమేష్ అన్నారు. గురువారం జిల్లా స్థానిక శివనగర్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ ఇంగ్లీష్ తరగతులని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ వేసవిలో సమయాన్ని వృధా చేసుకోకుండా టీచర్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియెగం చేసుకోవాలని అన్నారు. చేతి రాత బాగుంటే మనకు సబ్జెక్ట్ పైన ఇష్టం ఏర్పడుతుందని అన్నారు. సిరిసిల్ల టీచర్ సొసైటి అధ్వర్యంలో చేతి రాత, ఇంగ్లీష్ తరగతు లను నేర్పించడం ఎంతో సంతోషకరం అన్నారు. చేతి రాత బాగుంటే సబ్జెకు పైన ఇష్టం ఏర్పడు తుందని అన్నారు. సొసైటి ద్వారా అందించబడే చేతి రాత, స్పోకెన్ ఇంగ్లీష్, అబాకస్ బేసిక్స్, మాథ్స్ లని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో సొసైటి అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, చైర్మన్ దేవరాజు, మల్లారపు పురుషోత్తం, శ్రీధర్, రాఘవేందర్ ,బాలాగౌడ్, లక్ష్మీనారాయణ, పరమేష్, సుభాష్ రెడ్డి మనోహర్, శ్రీనివాస్, సదానందం, శంకర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్ విజయవంతం చేయాలి

**కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య**

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త

నిరుద్యోగ జంగ్ సైరన్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య అన్నారు. గురువారం జిల్లా పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఇంచార్జ్ దొమ్మటి సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యంతోనే పేపర్ లీకేజిలు, స్వరాష్ట్రంలో నిరుద్యోగులను ప్రభుత్వం విస్మరిస్తుందని అన్నారు. 1200 బలిదానాలతో అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ఒక లక్షా ఏడువందల నలభై ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఉద్యోగ భర్తీ చేయలేదని అన్నారు. బిశ్వాల్ కమిటి లెక్కల ప్రకారం లక్ష పదకొండు ఒక వెయ్యిఒక వంద నలభై ఏడు ఉద్యోగాలు ఖాళీలు ఉన్న కేవలం తొంభై ఒక వెయ్యి ఒక వంద ముప్పై అయిదు ఉద్యోగ ఖాళీలు మాత్రమే నోటిఫికేషన్ మాత్రం విడుదల చేయడం జరిగిందన్నారు. పెపర్ లీకేజితో లక్షల మంది నిరుద్యోగులు అయోమయంలో పడడం జరిగిందన్నారు. నిరుద్యోగుల అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. నిరుద్యోగ జంగ్ సైరన్‌కు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియంక గాంధి సభకు రావడం జరుగుతుందని అన్నారు. విద్యార్థి నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని మాటా తప్పిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలి

**- బిల్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిద్ది రాములు పిలుపు...**

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :




తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిల్‌టీయూ తంగళ్లపల్లి కార్యాలయం ముందు మేడే జెండాను సిద్దిరాములు ఎగురవేశారు. ఈ మేరకు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు, జిల్లా కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి కొండా లక్ష్మణ్ బాపూజీ మార్కండేయ హాల్‌లో మేడే సభ జరిగింది. ఈ సభకు తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం బిఎల్‌టియు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు, ముద్రకోల ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిద్దిరాములు పాల్గొని మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని 2023 మే 1న మేడే ఉత్సవాలను ఘనంగా గ్రామ గ్రామాన నిర్వహించారన్నారు. కార్మికవర్గ శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వేలాదిమది కార్మికులు గొంతులు ఒక్కటై నిలువెత్తు పోరాటమే మేడే అన్నారు. ఎనిమిది గంటల పనిదినం కోసం కార్మికుల హక్కులకు ప్రాణ త్యాగాలకు నినదించిన మహజ్వల ఘట్టం మేడే అని అన్నారు. ఎనిమిది గంటల పనిదినం కోసం లక్షలాది మంది కార్మికులు ప్రదర్శన చేస్తుంటే ఆనాటి పాలకవర్గం ఆదేశాలతో పోలీసులు ఆ కార్మికులపై కాల్పులు జరపడంతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైందని ఆ పోరాటంలో పుట్టిందే ఎర్ర జెండా అన్నారు. నేడు మోదీ పాలనలో గత తొమ్మిది సంవత్సరాల పాలనలో స్వదేశీ విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చారని, ఎనిమిది గంటల పనిదినాన్ని 12 గంటల పని దినానికి పొడగించేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. పనిభారం పెంచేందుకు యూనియన్లు పెట్టుకునే హక్కులను నిరాకరిస్తూ ఉన్నారు. కనీస వేతనాలు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాల్సిన అంటి చట్టాలను ఇవాళ రద్దు చేస్తూ న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేస్తున్నారన్నారు. ఆనాడు కార్మికుల హక్కుల కోసం ప్రజాస్వామ్య విలువల కోసం పోరాటాలు చేసే హక్కులు సాధించుకున్నారు నేడు వాటిని తుంగలో తొక్కి బిజెపి తన యొక్క పబ్బం గడుపుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి నాయకులు సయ్యద్, రాష్ట్ర నాయకులు వడ్ల సాయికృష్ణ, జిల్లా ముద్రకోళ ఆంజనేయులు, తెలంగాణ బహుళజన బీడీ టేకేదారు బిఎల్‌టియు యూనియన్ జిల్లా అధ్యక్షులు గుడ్ల రాజు, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం కార్మికులు మంజుల, రజిత, లత, లావణ్య, నవ్య, కృష్ణ, రాజు, సిద్దిరాములు, ప్రసాద్, ప్రభు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మేజర్ గ్రామపంచాయతీ అవినీతిపై ఆగ్రహం

**- కార్యాలయం ఎదుట సాక్షాలతో ప్రదర్శన**

గంభీరావుపేట, ప్రభాతవార్త :



జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా పేరొందని గంభీరావుపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతిపై మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎండీ హమీద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీలో జరుగుతున్న అవినీతిపై సాక్షాలతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ ద్వారా పొందే జనన మరణ ధృవీకరణ పత్రాలు మొదలుకొని గృహ నిర్మాణం ఇంటిపేరు మార్పిడి కళ్యాణలక్ష్మి తదితర ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి పంచాయతీలో పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలోని చేరాల పవన్‌గౌడ్ గృహ నిర్మాణ అనుమతులకై పంచాయతీ కార్యదర్శి మజీద్ బిల్ కలెక్టర్ శ్రీహరిలు 50 వేలు డిమాండ్ చేశారని మండిపడ్డారు. కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ శిరీష పెన్షన్ ఇప్పిస్తానని వృద్ధురాలు అయినా చిన్న మైసన్న గారి లక్ష్మి దగ్గర 5 వేలు తీసుకున్నారని తెలిపారు. పంచాయతీ సిబ్బంది అడ్డూ అదుపు లేకుండా సామాన్య ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ ఎవద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని దీనికి పాలకవర్గం అడ్డుకట్ట వేయాలని కోరారు. పంచాయతీలో జరుగుతున్న అవినీతిపై జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడబోయిన ప్రభాకర్, జంగం రాజు, బాధితుడు చేరాల పవన్‌గౌడ్‌లు ఉన్నారు.

## కార్యదర్శులను రెగ్యులరైజర్ చేయాలి

**-బిజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు**

కోనరావు పేట, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం సానుకులంగా పరిష్కరించి, వారిని వెంటనే రెగ్యులరైజర్ చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు అన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న శాంతియుత నిరవధిక సమ్మెకు ఏడోవ రోజుకు చేరడంతో బీజేపీ నాయకులు సమ్మెలో పాల్గొని, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ప్రభుత్వం వారితో చేయించుకోవాల్సిన పనులన్నీ చేయించుకోని, వారి న్యాయమైనా డిమాండ్‌ను నేరవేర్చమంటే, స్పందించకపోవడం సరికాదన్నారు. కార్యదర్శుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకు బీజేపీ పార్టీ వారి పక్షాన పోరాటం సాగిస్తుందన్నారు. కార్యదర్శులు పల్లెల్లో అందుబాటులో లేకపోవడంతో ప్రజలకు నిత్యం ఆయా పనుల కోసం అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే కార్యదర్శులను రెగ్యులరైజర్ చేయాలని, లేనిపక్షంలో ప్రభుత్వం పై బీజేపీ పార్టీ ఆందోళనలు ఉధృతం చేస్తుందన్నారు. ఈ సంఘీభావంలో బీజేపీ నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, బీజేపీ నాయకులు, కార్యదర్శులు ఉన్నారు.

## వృత్తి నిర్వహణలో గాయపడిన అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు భీమా అందించాలి

**-గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్**

సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త



గౌడ వృత్తి నిర్వహణలో గాయపడిన అంగవైకల్యం చెందిన గీత కార్మికులకు భీమా వర్తింప చేసేలా అమలు చేయాలని గోపా జిల్ల అధ్యక్షుడు అమరేందర్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గోపా అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కల్లు గీత కార్మికులకు 5లక్షల ప్రమాద భీమా ఇవ్వలని సిఎం కేసిఆర్ అధికారులను ఆదేశించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు . రాష్ట్రంలో గీత కార్మికుల వృత్తి నిర్వహణలో కాలు చేతు విరిగిన అంగవైకాల్యం చెంది వృత్తికి దూరంగా ఉంటు కుటుంబాలకు భీమా వర్తింప చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. దళితబందు లాంటి పథకం గౌడ సంక్షేమ బంద్ ఇచ్చి గీత కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విక్కుర్తి లక్ష్మీనారయణ, కోశాధికారి బాలాగౌడ్, దేవయ్య, పులి రాజు, బుర్ర శ్రీనివాస్, నాగుల శ్రీనివాస్, అకుల శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక టెక్నాలజీ సాయంతో సెల్‌ఫోన్ రికవరీ

తంగళ్లపల్లి, ప్రభాతవార్త :

అత్యాధునిక టెక్నాలజీ సీఈఐఆర్ సాయంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసి బాధితునికి అప్పగించినట్లు తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. వేములవాడకి చెందిన నాగుల దేవేందర్ అనే వ్యక్తి ఏప్రిల్ 15, 2023న తంగళపల్లిలోని తాడూర్ ఎక్స్ రోడ్డు దగ్గరలో తన బైక్ నుండి పడిపోవడంతో మొబైల్ పోయింది. సదరు వ్యక్తి సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో నూతన టెక్నాలజీ సిఈఐఆర్‌ని ఉపయోగించి మొబైల్ సిరిసిల్లలో ఉందని గుర్తించి తంగళపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే బిఆర్ఎస్ లక్ష్యం

రాయపర్తి, మే 4, ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ ఫలం అందించడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన మచ్చ ఉపేంద్రకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరు అయిన 100116 ఒక లక్ష నూట పదహారు రూపాయలు కల చెక్కును ఎంపిపి జినుగు అనిమిరెడ్డితో కలిసి పంపిణి చేశారు.

## జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల నివాస భవనాలకు మంత్రి అల్లోల శంకుస్థాపన

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఎదురుగా 8 కోట్ల నిధులతో కలెక్టర్, లోకల్ బాడీస్, రెవెన్యూ తదితర శాఖల రెసిడెన్స్ భవన సముదాయాల నిర్మాణాలకు గురువారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలెక్టరేట్ దగ్గర ఈ భవనాలను నిర్మించడం వల్ల అధికారులకు పాలన పరంగా సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. రెండుకోట్ల వ్యయంతో పోలీసు రెసిడెన్షిలను కూడా నిర్మిస్తున్నట్లు మొత్తం 10 కోట్లతో ఈ భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు. దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత 10 కోట్ల వ్యయంతో కూడిన ఆ భవన సముదాయాలకు గురువారం రోజు శంకుస్థాపన చేయడం జరిగిందని, ఆరు ఏడు నెలల్లో భవనాలు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కి ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా పోలీసు అధికారి ప్రవీణ్ కుమార్, లైబ్రరీ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, తదితరులు ఉన్నారు.

## సమస్యలకు శాశ్వత పరిష్కా మార్గాలు చూసేలా అభివృద్ధి పనులు

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణ ప్రజల ఏండ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కార మార్గాలు చూపేలా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే జోగురామన్న తెలిపారు. పట్టణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి, అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను గురువారం ఎంపీ సోయం బాపురావుతో కలిసి ఆయన ప్రారంభించారు. గత కొద్ది రోజుల కిందట వంతెనల నిర్మాణానికి సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తిగా నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. స్థానిక తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జి, సుందరయ్యనగర్ వద్ద ఓవర్ బ్రిడ్జిలను నిర్మించనుండడంతో పట్టణ ప్రజలు ఏండ్లుగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు తెరపడనుంది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అతిథులను శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడారు. మొత్తం 91కోట్ల 70లక్షల రూపాయలతో వంతెనలు నిర్మించనున్నారని, ఇందులో కేంద్రం 39 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 57 కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. నిర్మాణ పనులను సైతం త్వరలోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్ పాల్గొన్నారు.

## కె.టి.ఆర్ పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

బెల్లంపల్లి, ప్రభాతవార్త

ఈ నెల 8వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో రాష్ట్ర మున్సిపల్ ఐ.టి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం మంత్రి కె.టి.ఆర్ పర్యటన సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని ఎ.ఎం.సి క్రీడా మైదానంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ ప్రాంగాణం మంత్రి ప్రారంభించనున్న ఫుడ్ జోన్, మిషన్ భగీరథ పంప్‌హౌజ్‌తో పాటు రహదారులు, పరిసర ప్రాంతాలను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8న



బెల్లంపల్లి పట్టణంలో జరుగనున్న బహిరంగ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అయ్యే అవకాశం ఉందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్.డి.ఓ శ్యామల దేవి, ఎ.సి.పి సదయ్య, సిఐలు, ఎస్‌లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రటరీలను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

### - ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదురుగా జూనియర్ పంచాయతీ సెక్రటరీలు చేస్తున్న సమ్మెకు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్, పార్టీ నాయకులు గురువారం రోజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీ గెలుస్తుందని, రాష్ట్ర, నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌తో మాట్లాడి పంచాయతీ సెక్రటరీలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతామన్నారు. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు గ్రామస్థాయిలో పథకాల అమలులో ముందుండి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి ప్రభుత్వ పథకాలన్నిటిని అమలు చేయించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారని, వారిని రెగ్యులర్ చేయకపోవడం దారుణ మన్నారు. తక్షణమే జూనియర్ పంచాయతీ సెక్రటరీలను, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీలను జేపీఎస్‌లో మార్చి వారిని కూడా రెగ్యులరైజ్



చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, అర్హులైన వారిని సీనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

జైనథ్, ప్రభాతవార్త:

మండలంలోని కాప్రీ గ్రామ సర్పంచ్ యేల్టి రమీల వెంకట్‌రెడ్డి కుమారెత్తి పెండ్లి రిసెప్షన్‌కు ఎమ్మెల్యే జోగురామన్న గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, మెట్టు ప్రహ్లాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆదిలాబాద్, జైనథ్ మండల యూత్ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, పిప్పర్‌వాడ సర్పంచ్ నోములసంతోష్‌రెడ్డి, కంట సర్పంచ్ వైద్య బాలాజీ హాజరయ్యారు.



## -హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక

### -జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(బేగం పేట)లో ఉచిత విద్యాభ్యాసానికి 1వ తరగతి ప్రవేశానికిగాను జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను లక్కీ డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల ఎంపిక కొరకు నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరానికిగాను జిల్లాలోని షెడ్యూల్డ్ కులముల విద్యార్థుల నుంచి 17 దరఖాస్తులు రాగా సరైన ధృవపత్రాలు జత చేయని ఒక దరఖాస్తును తిరస్కరించి, జిల్లాకు కేటాయించిన 2ఖాళీల కొరకు లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని, ఇందులో బెల్లంపల్లి మండలం చంద్రవెల్లికి చెందిన జంగపల్లి అహిలన్ శ్రేష్, నస్పూర్ మండలం గాంధీనగర్‌కు చెందిన బెక్కం శ్రేష్ఠలు ఎంపికయ్యారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శ్రద్ధగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పి.రవీంద్ర రెడ్డి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎం.రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జడ్పీటీసీ అనిల్ జాదవ్ మకాం

### -తాజా రాజకీయాలపై చర్చ

నేరడిగొండ, ప్రభాతవార్త:



నేరడిగొండ మండల జడ్పీటీసీ అనిల్ జాదవ్ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌తో పాటు ఢిల్లీ వెళ్లిన విషయం అందరికీ తెలిసిందే. అయితే కేటీఆర్ ఆహ్వానం మేరకు ఢిల్లీకి జడ్పీటీసీ అనిల్ జాదవ్ రాజధాని ఢిల్లీలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పార్టీ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం ఉండడంతో ఇక్కడి నుంచి వెళ్లారు. కానీ జడ్పీటీసీ అనిల్ జాదవ్‌కి ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఇక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు. ఢిల్లీ ప్రయాణంపై ఎమ్మెల్యే టికెట్ రాబోతుందన్న చర్చనీయాత్మకంగా మారింది. ఢిల్లీకి వెళ్లిన విషయంపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల ప్రక్రియ వేగవంతం

### - ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు కోసం అనువైన స్థలాలను ఎంపిక చేసి ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జోగురామన్న సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి జర్నలిస్టుల ఇండ్ల స్థలాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గతంలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి, మీడియా అకాడమీ చైర్మన్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, ఇతర జిల్లాలోని ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం పట్టణ శివారులోని భట్టిసవర్గం, మావల పరిధిలో అనువైన స్థలాలు పరిశీలించి నివేదిక అందించాలని, గతంలోనే అధికారులను ఆదేశించడం జరిగిందని, జాప్యం చేయకుండా ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యేను కలిసి చర్చించిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్షులు బేత రమేశ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీపురం రాజు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.